# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం | 26 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 7


### ఎన్నికల ప్రకటన రాగానే
# బీజేపీలోకి భారీ వలసలు
### ఎమ్మెల్యే ఈటెల రాజేందర్



హుజురాబాద్, ఏప్రిల్ 25 (మనం న్యూస్): సాధారణ ఎన్నికల ప్రకటన రాగానే బిజెపిలోకి భారీ వలసలు ఉంటాయని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, చేరికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం హుజూరాబాద్ కేసీ క్యాంప్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్న తన హయాం లో చేరికలు లేవని చెప్తున్న వారికి ఇదే సమాధా నం కానుందన్నారు. ఇప్పటికే ఎంతోమంది కార్యకర్తలు నాయకులు చేరారని ఎన్నికల ప్రకటన వెలుపడగానే భారీ సంఖ్యలో బిజెపిలో కి వలసలుంటాయన్నారు. అకాల వర్షం మూలంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవడానికి నష్టపరిహా రం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గత రెండు నెలల క్రితం వాతావరణ మార్పుల వల్ల తీవ్రమైన వర్షాలు కురిసి పంట నష్టం జరిగినప్పుడు సీఎం కేసీఆర్ ఎకరానికి పది వేల రూపాయలు అందిస్తామని ప్రకటించినా, ఇప్పటివరకు వాటి ఊసేలేదన్నారు. అకాల వర్షాల మూలంగా నష్టపోయిన వారి మొక్కజొన్న రైతులకు ఎకరానికి 50వేలు, మామిడి, మిర్చి రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారంగా ఇవ్వాలని ఈటల డిమాండ్ చేశారు. కల్లాల వద్ద తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాయిశ్చరైజ్ పేరిట తూకంలో తగ్గింపు ఉండరాదన్నారు. గతంలో పంట కోసే కాలం ముందు వరకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే వారని, కానీ హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక వ్యక్తి ప్రయోజనం కోసం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా జాప్యం చేయడం రైతులను ముంచడమేనన్నారు. ఈ కారణంగా రైతులు నష్టపోతే దానికి బాధ్యత ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి వహించాలన్నారు. రైతుబంధు పేరిట డబ్బులు ఇస్తున్న ప్రభుత్వం మిగతా సబ్సిడీలు ఎత్తేసిందని దీనివల్ల రైతులు అనేక నష్టాల పాలయ్యారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాల్సిన పోలీస్ అధికారులు అక్రమ ఇసుక మాఫియా వ్యక్తులకు సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎల్ ఎం డి కింద ఉన్న మానేరు వాగులో ఇప్పటివరకు ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదని, కానీ సీఎం బంధువుకు ఇసుక వ్యాపారానికి అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కోర్టు ఆదేశాలున్నప్పటికీ కొంతమంది ఇసుక కాంట్రాక్టర్లు వాగు నుండి ఇసుకను తోడేస్తున్నారని దీనివల్ల రోడ్లు పాడవడమే కాకుండా బావులు ఎండిపోతున్నాయని ఆయన తెలిపారు. ధరణి పోర్టల్ వల్ల ఎంతో మంది నష్టపోతున్నారని వెంటనే ప్రభుత్వం జ్ఞానోదయం చెంది ధరణిలో అనేక మార్పులు చేయాలని లేకపోతే రద్దు చేయాలని సూచించారు. రాజకీయాల్లో ఉన్నవారు పని చేయాలి తప్ప ఒట్లు పెట్టుకోవడం, ఏడవడం చిన్నపిల్లల చేష్టలని అది పరిపక్వత లేని నాయకుల లక్షణమని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు మాడ గౌతంరెడ్డి, గోపు కొమరారెడ్డి, గంగిశెట్టి రాజు, ఒడ్నాల చంద్రిక, పోతుల సంజీవ్, మాడ సందీప్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

### రైతులు అధైర్యపడవద్దు...
# ప్రతి గింజను కొంటాం
### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

2 లో



### కెసిఆర్ నాయకత్వం
# దేశానికి అవసరం

**బ్రెయిన్ లేని బంటీలు, పార్టీలు మారే చంటీలతో ప్రయోజనం లేదు**

**కాంగ్రెస్, బిజెపిలను ప్రజలే బండకేసి కొడతారు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25 (మనం న్యూస్): తెలంగాణ ఆత్మాభిమానాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఉద్యమాన్ని ఉరకలెత్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న కెసిఆర్ నాయకత్వం ప్రస్తుత దేశానికి అత్యవసరమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారకరామారావు అన్నారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్‌గా పేరు మారిందే గానీ, డిఎన్ఎ మారలేదని, బిఆర్ఎస్‌లోని ప్రతి కార్యకర్త కెసిఆర్ నాయకత్వంలో దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం సాగిస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి ప్లీనరీ, పార్టీ ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన కెటిఆర్, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి దేశ వ్యాప్తంగా అనేక మంది నాయకులు, ప్రజలు బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని పార్టీలు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నాయన్నారు. బ్రెయిన్ లేని బంటీలు, పార్టీలు మారే చంటీలు.. కెసిఆర్ కాలిగోటికి కూడా సరిపోరని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలను బండకేసి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ ఇప్పటి వరకు రైతుల సంక్షేమం గురించి పట్టించుకున్న పాపాన పోలేదని కెటిఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రైతన్నలను



ఆదుకునేందుకు కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. గత ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు సీటును మతం పేరిట రాజకీయాలు సాగించే పార్టీకి చెందిన వ్యక్తిని విచిత్రంగా గెలిపించారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ స్థానాన్ని వదులుకునే ప్రసక్తి లేదని, బిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు.

## రాష్ట్రంలో ఫసల్‌భీమా పథకం ఎందుకు అమలు చేయడంలేదు.?

### భారీగా నష్టపోయిన రైతులకు పరిహారం ఎప్పుడుఇస్తారు.?

### శాసనసభ్యులు ఈటల రాజేందర్



వీణవంక-ఏప్రిల్25(మనం న్యూస్): రాష్ట్రంలో ఫసల్‌భీమా పథకం ఎందుకు అమలు చేయడంలేదని, అకాలవర్షాల వల్ల భారీగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఎప్పుడు అందిస్తారని భారతీయ జనతా పార్టీ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ రాష్ట్రప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో అకాలవర్షానికి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఈటల మాట్లాడుతూ గత మార్చి నెల లో కురిసిన అకాల వర్షాల వల్ల పంట దెబ్బతిన్న రైతులకు ముఖ్యమంత్రి ఒక్కొ రైతుకు ఎకరాకు 10వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని ,కౌలురైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చి మరిచారని, మండలంలో దాదాపు 90శాతం మేర పంట వర్షాలపాలు కావడంతో రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రైతులకు సబ్సిడిపై ఇవ్వాల్సిన ట్రాక్టర్లు, డ్రిప్‌సిస్టమ్స్ ,వ్యవసాయ ఉపకరణాలు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. పూర్తిస్థాయిలో నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కోర్కల్ గ్రామంలో గత సోమవారం మృతి చెందిన గ్రామ ఉపసర్పంచ్ నేదురి మొగిలి అంత్యక్రియల్లో ఈటల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి,కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి, నాయకులు పెద్ది మల్లారెడ్డి,ఎనగంటి శ్రీనివాస్, సంధిసురేందర్‌రెడ్డి, జీడి మల్లేష్, అబ్దుల్‌అఖిల్, బొంతలఅమరేందర్, అంజి, బండి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి వెళ్లిన బిఆర్ఎస్ కార్యకర్తలు



రామగిర,ఏప్రిల్ 25 మనం న్యూస్ ః రామగిరి మండలం రత్నాపూర్ బిఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం ఉదయం మంథనిలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలివెళ్లారు. రత్నాపూర్ బస్టాండ్ ఆవరణ లో సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు,బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం మంథనికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ ధర్మల రాజసంపత్,ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి, వార్డ్ సభ్యులు కోవ్వూరి సురేష్,బొంగురాల రవి,ప్రధాన కార్యదర్శి సందవేన కుమార్,బోగే సతీష్,యూత్ అధ్యక్షులు మన్నాల రాహుల్,కేశవేన మల్లేష్,బైన ఓదేలు, బెజ్జల మల్లేష్,మెడగొండ తిరుపతి,ఓరం అనిల్,ముస్కె అశోక్,గుమ్మడి ప్రసాద్,దాసరి గణేష్,పబ్బ రాజమొగిలి,మండల శంకర్,సల్పాల చింటు, జక్కుల రాజయ్య, పేరం బాలరాజు,అంగూరి రాజయ్య, జక్కుల ఆశాలు, బాద్రాపు కిష్టస్వామి,బర్ల వెంకన్న,కెక్కర్ల మోహన్,అబ్బ నరేష్,సల్పాల సతీష్,మేడగొండ రవి,బెజ్జాల బానయ్య, బెజ్జాల ఓం ప్రకాష్,బందెల అఖిల్,గుడేపు లక్ష్మయ్య, బెజ్జాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు...

# ప్రతి గింజను కొంటాం

### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్25 (మనం న్యూస్): రైతుల అధైర్య పడవద్దని జిల్లాలో రైతులు పండించిన ప్రతిదాన్యం గింజను కోనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు.మంగళవారం కరీంనగర్ గ్రామీణ మండలం నగునూర్ గ్రామం మరియు చోప్పదండి మండలం చాకుంట గ్రామాలలో సోమవారం నాటి వడగళ్లవాళ,ఈదురుగాలులతో జరిగిన పంటనష్టాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కరీంనగర్ గ్రామీణ మండలం నగునూర్ గ్రామానికి చెందిన దామరపెల్లి బాపురెడ్డి వరిపంటను, చోప్పదండి మండలం చాకుంట గ్రామంలోని పురం రవి 15 ఎకరాల్లో సాగు చేసిన వరి పంటతో పాటు మరో 4 ఎకరాలలో నష్టపోయిన మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటకోతకు వచ్చిన సమయంలో భారీ వర్షాలు, వడగళ్లవానలతో పంటను నష్టపోయిన రైతులేవరు అధైర్యపడోద్దని, ప్రతి రైతుకు పంటనష్టాన్ని ఇప్పించేందుకు నివేదికను సిద్ధం చేయించి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పంటనష్టాన్ని గురించి వ్యవసాయ అధికారులను అడిగితెలుసుకొని వెంటనే పంటనష్ట నివేదికను సిద్ధం చేయించాలని ఆదేశించారు. అంతకు ముందు నగునూరు గ్రామంలోని ఐకెపి పాక్స్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి తడిసిన దాన్యాన్ని వెంటనే ఆరబెట్టాలని, కొనుగోలు కేంద్రానికి తీసువచ్చిన దాన్యం వర్షాలకు తడవకుండా టార్పలిన్లను వాడాలని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే దాన్యంలో తాలు వంటివి లేకుండా చూడాలని, దాన్యం తడిసిన కూడా పంటను కొనుగోలు చేస్తామని తెలిపారు. అంనంతరం కేంద్రం నిర్వహకులతో మాట్లాడుతూ కోనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం వహించరాదని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీదర్, చోప్పదండి తహసీల్దార్ సరిత, ఇతర అధికారులు పాల్గోన్నారు.



## రైతులు రోడ్డున పడుతున్నా ప్రభుత్వానికి సోయి లేదు

### మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25, (మనం న్యూస్):ఆరుగాలం శ్రమించి పండించిన పంట వడగళ్ల వానకు పూర్తిగా తుడుచుకు పెట్టుక పోయినప్పటికీ ప్రభుత్వానికి సోయి రావడం లేదని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. సిరిసిల్లలోని కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి రైతుల పక్షాన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రభుత్వ వైఫల్యం వల్ల ముందు చూపు లేకపోవడం వల్లే రైతుల ధాన్యం వడగళ్ల వానకు పూర్తిగా తడిచిపోయిందని, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు అనేక ప్రాంతాల్లో ప్రారంభించలేదని ఆయన పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. ఇవి రాజకీయ పార్టీ ఆరోపణలు కావని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. పండించిన ధాన్యం వడగళ్ల వానకు పూర్తిగా కోల్పోతున్నారని కలెక్టర్ కు వివరించారు. పండించిన పంటలు పూర్తిగా కోల్పోతున్న ప్రభుత్వం పట్టనట్లు ఉంటుందని అన్నారు. మంత్రి కేటీఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న రైతులను ఆదుకోకుండా ఈ ప్లీనరీలు జరుపుకోవాలని ఎవరి కోసం అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ గౌడ్, ఆకునూరి బాలరాజు, జగన్మోహన్ రెడ్డి, సుర దేవరాజు, కూస రవి, ఎర్రం రాజు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతంగి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, ఏప్రిల్25(మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మాతంగి లక్ష్మణ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం, ఎస్సీసెల్, ఆటో యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో మాతంగి లక్ష్మణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాతంగి సంపత్, మురళి, నగునూరి బాబు, మల్ల య్యలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకు లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా వార్షికోత్సవాలు

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 25 (మనం న్యూస్)ః సారంగాపూర్ మండలం రేచపల్లి సెక్టార్ రాచపల్లి లచ్చా నాయక్ తండ ,రంగ పేట అంగన్వాడి కేంద్రాల వార్షికోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ అజ్మీరా శ్రీలత, గ్రామ కార్యదర్శి శారద, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శైలజలు పాల్గొన్నారు. వార్షికోత్సవాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. అనంతరం సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని మాత్రమే పిల్లలకు అందించాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి వద్ద కిచెన్ గార్డెన్ పెట్టుకొని ఆకు కూరలు, కూరగాయల మొక్కలను పెంచడం ద్వారా పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించారు. నైపుణ్యత కలిగిన విద్యార్థిని విద్యార్థులకు గ్రేడుల వారీగా అసైన్మెంట్ పాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుజాత, స్వప్న, జమున, శ్యామల, తిరుపతమ్మ, ఆయాలు, తల్లులు, కిషోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



కోనరావుపేట, ఏప్రిల్ 25( మనం న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోలేరు చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా యాస శంకరయ్య, కార్యదర్శిగా బత్తుల దీపక్,సంయుక్త కార్యదర్శిగా మందాల సంజీవ్, కోశాధికారిగా యాస శ్రీనివాస్, సలహాదారులుగా సదానందం ప్రకాశం, జనార్ధన్, దేవానందం చంద్రయ్య, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు మందాల శ్రీనివాస్, సుకుమార్ కాంతయ్య దినాకర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు లేకనే

# అన్నదాతలకు మరింత నష్టం

**- నిరాటంకంగా ధాన్యం తడుస్తున్నా జాగ్రత్త చర్యలు చేపట్టరా..?**

**: కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి**

కొత్తపల్లి, ఏప్రిల్ 25 (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వల్లనే అన్నదాతలు మరింత నష్టానికి గురవుతున్నారని కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. అకాల వర్షాల వల్ల నిరాటంకంగా ధాన్యం తడుస్తున్నా, తగిన జాగ్రత్త చర్యలు చేపట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. మంగళవారం తీగలగుంటపల్లి, నగునూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన నరేందర్రెడ్డి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వారి దీనస్థితిని వివరిస్తూ భోరున విలపించారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కళ్ల ముందే వర్షపు నీటి పాలవుతున్నా ఏమీ చేయలేని దుస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు గత పది రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నా, కనీస సౌకర్యాలను కల్పించడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. వర్షం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు కావాల్సిన టార్పాలిన్ కవర్లను కూడా అందుబాటులో ఉంచలేదన్నారు. నిత్యం రైతు సంక్షేమం కోసం పని చేస్తున్నామని ప్రకటించుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం పాటుపడుతుంది



ఇదేనా అని కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి, యుద్ధప్రాదిపదికన కొనుగోళ్లు ప్రారంభించాలని, లేని పక్షంలో రైతులతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు భూమయ్య, అశోక్ రెడ్డి, మల్లయ్య, సుగుణమ్మ, మధునయ్య కాంగ్రెస్ నాయకులు గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, మెతుకు కాంతయ్య, శివరాం,కీర్తి కుమార్, మామిడి సత్యనారాయణ రెడ్డి, షేహెన్ష, ఆశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



ఇల్లందకుంట, ఏప్రిల్ 25 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల వైద్యాధికారి తులసిదాస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవిలు హాజరై ర్యాలీతో పాటు ప్రపంచ వ్యాధి నిరోధక టీకాల వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం గరిమా అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి శుక్ర, మంగళవారాల్లో అన్ని గ్రామాల్లో డ్రై డేలు పాటించాలని సూచించారు. దోమలు, మురుగు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత గురించి, దోమకాటు వల్ల వచ్చే మలేరియా చికెన్ గున్యా, డెంగ్యూ, మెదడు వాపు, పైలేరియా మొదలగు వ్యాధులు వ్యాపించే విధానాలు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రపంచ వ్యాధినిరోధక వారోత్సవాల భాగంగా పుట్టిన పాప నుండి 5 ఏళ్ల పాపల వరకు తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని తెలిపారు. పోషన్ అభియాన్ కార్యక్రమం భాగంగా ఇల్లందకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో గర్భవతులకు – చిన్నపిల్లలకు పౌష్టికాహారం గురించి వివరించి చెప్పారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి. వారిని కరీంనగర్ జిల్లాలోని న్యూట్రిషనల్ రిహబిటేషన్ సెంటర్ కు పంపాలన్నారు. అనంతరం సీతంపేట గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 130 మందికి పరీక్షలు చేసి 19 మందికి కంటి అద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాజిద, సిడిపిఓ భాగ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ప్రతాప్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, జిల్లా మాస్ మీడియా అధికారి రంగారెడ్డి, హెడ్ నర్సు శ్యామల, హెల్త్ అసిస్టెంట్ అజీజ్, రవీంద్రనాథ్, దామోదర్, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లుతదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు ప్రచారం చేసే వారి పైన చర్యలు తీసుకోవాలని ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు




ముత్తారం,ఏప్రిల్ 25 మనం న్యూస్ ః ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో స్పాట్ వాయిస్ పత్రికపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబుపై కొంతమంది సోషల్మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ అసభ్య పదజాలంతో మనోభావాలు దెబ్బ తీసే విధంగా పోస్టింగులు పెట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. గత కొద్ది కాలంగా సోషల్ మీడియాలో అధికార పార్టీకి చెందినవారు మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పైన వ్యక్తిగతంగా అసభ్య పదజాలంతో పోస్టులు పెట్టడం వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సోషల్ మీడియా ద్వారా అసభ్య పదజాలంతో పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకొని వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీధర్బాబు పై దృశ ప్రచారం చేస్తున్న స్పాట్ వాయిస్ దినపత్రికపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు మద్దెల రాజయ్య,గాదం శ్రీనివాస్,రత్న కొమురయ్య,లక్కం ప్రభాకర్,సోషల్ మీడియా ముత్తారం మండల ఇన్చార్జ్ కోళ్ల విజయ్,కాల్వశ్రీరాంపూర్ వార్డు సభ్యులు ఆకోజ్ అశోక్,బైరి రాజు,సీనియర్ నాయకులు దాసరి చంద్రమౌళిగౌడ్,యూత ఉపాధ్యాక్షుడు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట కేంద్రంగా అక్రమ బియ్యం దందా

## ఫిర్యాదు ఆధారంగా రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్

జమ్మికుంట, ఏప్రిల్ 25 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో అక్రమ బియ్యం దందా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు సమాచారం. జమ్మికుంట లోని శ్రీ శక్తి రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్నారని పట్టణానికి చెందిన కొండ్లె పాపయ్య రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ కు ఇటీవల ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. పట్టణంలోని శ్రీ శక్తి రైస్ మిల్లులో సీఎంఆర్ ద్వారా ప్రభుత్వం ఇచ్చిన వడ్లను అమ్ముకుంటూ, వాటి స్థానంలో రేషన్ బియ్యం కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి అందిస్తున్నారంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో మిల్లు యజమాని అప్పటికప్పుడే నాలుగు లారీల్లో రేషన్ బియ్యాన్ని జమ్మికుంటలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు తరలించాడని ఆరోపించారు. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా నాలుగు లారీలు వచ్చిన మాట వాస్తవమేనని, ఇప్పటి వరకు వాటిని దిగుమతి చేసుకోలేదని చెప్పారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై క్వాలిటీ కంట్రోలర్ సత్యనారాయణ మాట్లాడుతూ తాను వచ్చి మూడు నెలల కాలంలో ఇప్పటి వరకు 150 లారీల లోడ్ ను దిగుమతి చేసుకోగా, 18 లారీల్లోని బియ్యం నాణ్యతగా లేని కారణంగా అనుమతించలేదని చెప్పారు. ప్రస్తుతం గోదాంలో ఉన్న లారీలకు తమ దగ్గర పూర్తి సమాచారం లేదని,





వాటిని పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**దాడుల సమాచారం తెలిసి.. జాగ్రత్త పడ్డారా..?**

జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో సేకరించిన రేషన్ బియ్యాన్ని సదరు మిల్లు ద్వారా రీసైక్లింగ్ చేసి అదే బియ్యాన్నే తిరిగి ఈ గోదాంకు పంపించి దిగుమతి చేయించేందుకు సదరు మిల్లు యజమాని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రీసైక్లింగ్ బియ్యం దందాపై మీడియా దృష్టి సారించడంతో గిడ్డంగుల నిర్వాహకులు సదరు సరుకును దిగుమతు చేసుకునేందుకు ససే మీరా అంటున్నారు. నాలుగు లారీలలో వచ్చిన బియ్యం సుమారు 960 క్వింటాళ్ల వరకు ఉంటాయని. అట్టి బియ్యం రీసైక్లింగ్ చేసిన రేషన్ బియ్యమా కాదా తేల్చడానికి టాస్క్ ఫోర్స్ అధికారులు గోదాం వద్ద విచారణ చేపట్టగా నాలుగు లారీలు బియ్యం నిల్వ ఉన్న మాట వాస్తవమే అధికారులు తెలిపినట్లు సమాచారం. టాస్క్ ఫోర్స్ అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలియడంతో రాత్రికి రాత్రే ఆ లారీలు గోదాముల వద్ద నుండి తరలించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పేద ప్రజలకు చేరాల్సిన ఈ బియ్యం కొంతమంది వ్యాపారులు అతి తక్కువ ధరకు సేకరించి వాటిని రీసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి విక్రయిస్తున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇందులో ఏ అధికారి పాత్ర ఎంత ఉందో తెలియాల్సిన అవసరం ఉంది, కొంతమంది వ్యాపారులు చేసే ఇలాంటి చీకటి దందాకు చాలామంది వ్యాపారులు నష్టపోవాల్సి వస్తుంది, ఏది ఏమైనా ఈ విషయంపై పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది.

## ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



హుజురాబాద్, ఏప్రిల్ 25 (మనం న్యూస్)ః తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించి 22 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో పార్టీ పతాకాలను ఆవిష్కరించి వేడుకలు జరిపారు. హుజురాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్లీనరీలో రాష్ట్ర ప్రణాళికా సంఘ అధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణ అణిచివేతకు గురవుతున్న విధానాన్ని సహించలేని కెసిఆర్ ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని, అస్థిత్వాన్ని నిలిపేందుకే టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, ఉద్యమానికి నడుం బిగించారన్నారు. ఆయన నేతృత్వంలో సాగిన మహోద్యమం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించి, తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అనుభవిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కొనసాగుతోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఈ నేపథ్యంలోనే దేశ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



శంకరపట్నం, ఏప్రిల్ 25 (మనం న్యూస్)ః టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన వేడుకల సందర్భంగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పతాకాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంల పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట మహిపాల్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉమ్మెతల సరోజన, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథని జేఎన్టీయూలో ఆవిష్కృత్ 2023 పోస్టర్ ఆవిష్కరణ



రామగిరి,ఏప్రిల్ 25 మనం న్యూస్ ః మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆవిష్కృత్ 2023 పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ఆవిష్కరించారు. మే 15,16 తేదీలలో రెండు రోజులపాటు టెక్నికల్,నాన్ టెక్నికల్ ఫెస్ట్ జరగనుందని చివరి రోజున కళాశాల వార్షికోత్సవం జరుగుతుందని తెలిపారు. మోడల్ మేకింగ్, రోబోట్ ఆర్మ్,ప్రాజెక్ట్ ఎక్స్పో,మైండ్ ఎక్స్‌ప్లోరియా,వర్క్ షాపులు,సబ్ స్టేషన్ మోడల్ లాంటివి విద్యార్థులు తమ మేధతో తయారు చేస్తున్నారని,అలాగే బ్రాంచ్ల వారీగా ఫ్లాష్ మ్యాబ్ జరుగుతుందని కళాశాల వార్షికోత్సవంలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఇ సతీష్,ఆఫీస్ సేపరిండెంట్ రవికుమార్,పిడి పింగిలి కృష్ణారెడ్డి,హాస్టల్ ఇన్చార్జి సుమాన్,స్టూడెంట్ కోఆర్డినేటర్స్ అఖిల్ తేజ్,అనిల్‌కుమార్, సాయి పూజిత,విన్సీ,సుష్మాషాలిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



వీణవంక-ఏప్రిల్25(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి కెసీఆర్ తోనే సాధ్యమైందని, రాష్ట్రంలో అత్యధిక సంక్షమేపథకాలను అమలు చేస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం భారతరాష్ట్రసమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, ఉపసర్పంచ్ తాడిచెర్ల కొమురయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ మదుసూధన్‌రెడ్డి, వార్డుసభ్యులు నసీరుద్దీన్ ,గాజులు దావీద్, లవయ్య, మల్లయ్య, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా



ముత్తారం,ఏప్రిల్ 25 మనం న్యూస్ ః మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది మంగళవారం రోజున మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో జరగనున్న సమావేశానికి సభ్యులు హాజరు కాకపోవడంతో ఎంపీడీవో శ్రీనివాస్ సర్వసభ్య సమావేశం వాయిదా వేశారు. మంథని లో జరిగే బిఆర్ఎస్ సమావేశానికి మండలంలోని అధికార పార్టీ సర్పంచులు,ఎంపీటీసీలు తరలి వెళ్లడంతో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన అడివిశ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి బాలాజీ,ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ మాత్రమే సర్వసభ్య సమావేశానికి హాజరైనారు త్వరలోనే సర్వసభ్య సమావేశం తేదీని ప్రకటిస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 25 ( మనం న్యూస్)ః కెసిఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ ఆవిర్భవించి 22 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను మంగళవారం కరీంనగర్ జిల్లా రేకుర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మంత్రి గంగుల కమలాకర్ హాజరై, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రేకుర్తి గ్రామంలో జరిగిన ప్లీనరీలో కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలే తిరిగి బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. రాబోయే ఎన్నికల్లో 90కి పైగా సీట్లు సాధించి, మూడో సారి అధికారంలోకి వస్తామని చెప్పారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని చూడలేకనే కెసిఆర్ టిఆర్ఎస్‌ను స్థాపించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ముందుకు నడిపారని గుర్తు చేశారు. ఆయన సారధ్యంలో జరిగిన పోరాటం ఫలితంగానే తెలంగాణ ఉద్భవించి, అనేక అభివృద్ధి, సంక్షేమ ఫలితాలు అమలవుతున్నాయన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్న కెసిఆర్ దేశంలోనే తెలంగాణను మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. ఈ నేపథ్యంలోనే కెసిఆర్ నాయకత్వం రావాలని దేశ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప హరిశంకర్, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికే రోల్ మోడల్ తెలంగాణ రాష్ట్రం

### - నా జనమే నా బలం... నా బలగం...
### - ప్రజలతో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వ్యక్తిగత విమర్శలు
### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఏప్రిల్ 25 (మనం న్యూస్):- రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ,దేశానికే దిక్సూచిగా మారిందని రామగుండం శాసనసభ్యులు,పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు.మంగళవారం గోదావరిఖనిలోని జిఎం కాలనీ గ్రౌండ్లో బిఆర్ఎస్ పార్టి అవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభను నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ జెండాను కోరుకంటి చందర్,జిల్లా ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ లు సభ ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లికి పూల మాల వేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం,ప్రతి ముఖంలో ఆనందం నింపుతున్నారని, దేశానికే దిక్సూచిగా తెలంగాణ నిలిచిందన్నారు. 2001 సంవత్సరం మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని సమైక్య శక్తులు అనగదొక్కాలని ఎన్నో కుట్రలు పన్నిన మొక్కవోని ధైర్యంతో రాష్ట్ర సాధనోద్యమంలో ముందుకు సాగామన్నారు.ఎన్నో కేసులతో జైలు జీవితం గడిపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.తెలంగాణలో ఆకలి చావులు, ఆత్మహత్యలు లేవని ధర్నాలు, సమ్మెలు లేకుండా సస్యశ్యామలంగా విరాజిల్లుతుందన్నారు. రైతు సంక్షేమానికి సిఎం ప్రాముఖ్యత ఇచ్చారన్నారు.తూర్పున ప్రవహిస్తున్న గోదావరి నీళ్ళు ఒడిసి పట్టి ఎంతో గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి రాష్ట్రానికి నిల్లందిస్తున్న జల ప్రధాత కేసీఆర్ అన్నారు. అన్నదాతలకు సిఎం కేసీఆర్ వెన్నుముకగా మారరాని రైతుల కళ్ళల్లో ఆనందం చూడడానికి రైతు బందు, రైతు బీమా,ఉచిత విద్యుత్,రుణ మాఫీ, చెరువుల పునరుద్ధరణ,కల్తీ విత్తనాల నియంత్రణ, వ్యవసాయ విస్తరణతో రైతు పక్ష పాతిగా కేసీఆర్ నిలిచారన్నారు.తాను రామగుండం ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువేళ్తున్నానని చెప్పారు. రామగుండం ప్రజల దశాబ్దాల మెడికల్ కళాశాలను సిఎం కేసీఆర్ ని ఒప్పించి మెప్పించి ఏర్పాటు చెయించానన్నారు. వైద్య కళాశాల ఏర్పాటుతో కార్పోరేట్ వైద్యం ,గోదావరిఖని పట్టణంలో సివిల్ జడ్జి కోర్టుఏర్పాటు చేశామన్నారు. లింగపూర్,కుందనపల్లి వీలీన గ్రామాలకి విముక్తి కల్గించామని,ఎన్నో ఏళ్లుగా పెండుంగ్ లో ఉన్న కుందనపల్లి రైల్వే ఓవర్ బిడ్జి పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. 6500 మందికి కళ్యాణ లక్ష్మి,షాదిముభారక్ పథకం ద్వారా ఒక్కో కుటుంభానికి ప్రభుత్వం ద్వారా 1లక్ష నూట పదహారు రూపాయలు అందించామన్నారు. రామగుండం నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల కోసం ఎంతాటి త్యాగానికైనా సిద్దమని నా బలం బలగం ప్రజలని ధైర్యంతో రామగుండం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు,అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ,ఎంపీపీ దుర్గం విజయ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య,చిరుమల్ల రాకేశ్,వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి,ఎర్రం స్వామి,పాలకుర్తి మండల అధ్యక్షులు ఇంజపూరి నవీన్, అంతర్గ మండల అధ్యక్షులు తిరుపతి నాయక్, కార్పొరేటర్లు సాగంటి శంకర్ ఇంజపురి పూలెందేర్, కుమ్మరి శ్రీనివాస్, బోడ్డు రజిత రవీందర్,నీల పద్మ గణేష్ ,బాల రాజ్ కుమార్, పెంట రాజేష్, కన్నూరి సతీశ్ కుమార్, దొంత శ్రీనివాస్, దాతు శ్రీనివాస్,కోమ్ము వేణుగోపాల్,జంగపల్లి సరోజన,కలువల శిరీష సంజీవ్,కల్వచర్ల కృష్ణవేణి,రమణ రెడ్డి ,జనగామ కవితా సరోజిని, పొన్నం విద్యా-లక్ష్మణ్, జెట్టి జ్యోతి రమేష్, రాకం లతా దామోదర్, బాదె అంజలి దేవి, వేగోళపు రమాదేవి గంగ శ్రీను,శంకర్ నాయక్ ,తాళ్ల అమృతమ్మ రాజయ్య,శివకుమార్, జంజర్ల మౌనిక జే.వి రాజు,పాముకుంట్ల భాస్కర్, మేకల సదానందం, కో ఆప్షన్ మెంబెర్లు రఫిక్, వంగ శ్రీనివాస్ గౌడ్, చెరుకు బుచ్చిరెడ్డి, తస్నీమ్ భాను జహీద్ పాషా, తానిపర్తి విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జమ్మికుంట, ఏప్రిల్25(మనం న్యూస్) : జమ్మికుంట మున్సిపాలిటీ తోపాటు గ్రామ గ్రామాన బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఆయా కాలనీలో, గ్రామాల కూడళ్ల వద్ద భారీగా హాజరైన కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాలనీల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు జెండా ఎగరవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని( 21) వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. (19)వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్నకోటి జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం హుజురాబాద్ లో జరిగిన ప్లీనరీ సమావేశానికి ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు.

## పౌల్ట్రీఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా రమణా రెడ్డి



రామడుగు ఏప్రిల్ 25 (మనం న్యూస్ ) కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ రీజియన్ లోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రాంతీయ కమిటీ ఎన్నికలు మంగళవార నిర్వహించారు చీఫ్ ఎన్నికల ఎన్నికల అధికారిగా రణధీర్ సమక్షంలో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది .ఉమ్మడి కరీంనగర్ జిలా అధ్యక్షుడిగా రామడుగు మండలం శ్రీరాముల పల్లి కి చెందిన ఒంటెల వెంకట రమణారెడ్డి ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు, కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా సందీప్ గౌడ్, సభ్యులుగా వంగపల్లి రాజిరెడ్డి, మేడారపు రాజేష్ రెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు .నూతన కమిటీ ఈనెల 27 నుంచి మూడు సంవత్సరాల పాటు కొనసాగనుంది .పౌల్ట్రీ రైతులకు సమస్యలు పరిష్కరించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. కమిటీ ప్రతినిధులను కాసారపు మోహన్ రెడ్డి .భాస్కర్ రావు. డాక్టర్ జయరాం లు అభినందించారు.

## ఉత్తమ ప్రజా నిధులను సన్మానించిన ఆలయ కమిటీ



రామగిరి,ఏప్రిల్ 25 మనం న్యూస్ : రామగిరి మండలం సెంటినరీకాలనీలోని శ్రీ కన్యక పరమేశ్వర అమ్మవారి సైతనగరేశ్వరా స్వామి వారి ఆలయంలో మంగళవారం ఆలయ మాజీ చైర్మన్ గుండ రాధయ్య ఆధ్వర్యంలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు అందుకున్న ప్రజాప్రతినిధులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇటీవలి కాలంలో జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్న రత్నాపూర్,మండల స్థాయిలో అవార్డులు అందుకున్న కల్వచర్ల గ్రామ సర్పంచ్లు పల్లె ప్రతిమ పీవీరావు,గంట పద్మ వెంకటరమణరెడ్డి,అల్లం పద్మ తిరుపతి(పన్నూర్),ఎంపిటిసి ధర్మల రాజసంపత్(రత్నాపూర్),ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి (రత్నాపూర్) సెక్రెటరీ పెండ్లి రమ్య(రత్నాపూర్)లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కన్యక పరమేశ్వర అమ్మవారి సైత నగరేశ్వరా స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ కురిమిల్ల సుధాక్ర్, ఆలయ పూజారి వేదాంతం విజయరామశర్మ,మాజీ చైర్మన్‌లు మస్త్యాల శ్రీనివాస్,దొంతుల సురేష్,ఆలయ కమిటీ రావికంటి గుండయ్య,తోట ప్రసాద్,కొమురవెల్లి వెంకటరమణ,గుండ శంకరయ్య, తోట ప్రసాద్,గుండ శంకరయ్య, చిట్టిమల్ల వెంకట రమణ, వట్టం శ్రీనివాస్,గుండ కుమార్,తోట శ్రీనివాస్,గుండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ




చిగురుమామిడి, ఏప్రిల్ 25( మనం న్యూస్): ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీచిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భముగా మండల వైద్యాధికారి డా. ధర్మ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దోమ పుట్టకుండా - దోమ కుట్టకుండ' జాగ్రత్త తసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాదికారి డా. ధర్మ నాయక్, డా.ప్రత్యూష, డా, ఆఫ్సన, సూపర్వైజర్ హజిబబా, ఫార్మసీస్ట రామేశం, స్టాఫ్ నర్స్ భారతీ, గాయత్రి, ధనలక్ష్మి,కవిత,మమత, జ్యోతి,శైలజ,స్వాతి,మాలతి, స్వరూప రాణి,రజిత మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

జమ్మికుంట ఏప్రిల్25(మనం న్యూస్): ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా ఆధ్వర్యంలో వావిలాల గ్రామంలో వైద్య సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలన, ఈ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ముఖ్య ఉదేశ్యమన్నారు. మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటు వలన వస్తుందని,దోమ మనిషిని కుట్టినప్పుడు లాలాజలాన్ని వదిలి ఆ లాలాజలములో స్పోరోజాయిట్స్ ఉంటాయని, అవి మనిషి శరీరములోకి ప్రవేశించి అక్కడ నుండి అవి మీరోజాయిట్స్ గా కాలేయము, ఎర్ర రక్త కణాలలో పరిణతి చెంది ఇలా పరిణతి చెందిన మీరోజాయిట్స్ వల్ల వ్యాధి లక్షణాలు కనిపిస్తాయన్నారు . ఈ ర్యాలీ లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి , సూపర్‌వైజర్లు రత్నకుమారి, అరుణ , సాంబయ్య,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,స్టాఫ్ నర్స్ స్వప్న, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధిత కుటుంబానికి
# రూ.25,700 ఆర్థిక సహాయం

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 25 మనం న్యూస్ ః కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ ఆంగ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మూడోతరగతి చదువుతున్న విద్యార్థి ఆవునూరి పవన్ కుమార్ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన పవన్ కుమార్ కుటుంబ దీనస్థితిని గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ,తన మిత్రులు,శ్రేయోభిలాషుల సహకారంతో రూ.25.700 లను కలెక్ట్ చేశారు. మంగళశారం ప్రభుత్వ మండల పరిషత ప్రాథమిక పాఠశాల ఎస్సీకాలనీ ఆవరణలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈర్ల సమ్మయ్య క్యాన్సర్ వ్యాధి బాధితుడు పవన్ కుమార్ తండ్రి ఆవునూరి రమేష్‌కు రూ.25.700 లను అందజేశారు. కాల్వశ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై.రమేష్ చేతుల మీదుగా కలెక్ట్ చేసిన మొత్తం డబ్బులను బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సంద ర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం వై.రమేష్ మాట్లాడుతూ ఈర్ల సమ్మయ్య పాఠశాల హెడ్మాస్టర్‌గా పాఠశాల అభివృద్ధికి,పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేయడమే కాకుండా, అనేకమైన సామాజిక సేవ,చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు.





ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలు ఎలాంటి ఒత్తిడినైనా ఎదుర్కోగలుగుతారని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదించాలని ఆయన కోరారు. అనంతరం ఎస్సీకాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మమని,ఆ దిశలో ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలన్నారు. పవన్‌కుమార్ వైద్య ఖర్చులకోసం రూ.2000 ఇచ్చిన వారు ఒకరు,రూ.1000 ఇచ్చిన వారు నలుగురు,ఈ.900 ఇచ్చిన వారు ఒకరు,రూ.500 ఇచ్చిన వారు 37 మంది,రూ.300 ఇచ్చిన వారు ఒకరు ఉన్నారని,వారందరికీ ఈర్ల సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. బాలుడి వైద్యం కోసం ఆర్థిక సాయం చేసిన ప్రతి ఒక్కరికి త్వరలోనే మేఘన సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చిలువేరు లావణ్య స్వామి,వైస్ చైర్మన్ తూండ్ల రాజు, ఎస్ఎంసీ సభ్యులు,ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు ఎడ్ల విజయలక్ష్మి,కర్ర సమత,చెన్నూరి భారతి,తూండ్ల అరుణ కిరణ్,విద్యార్థినీ, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు ,గ్రామయువతీ, యువకులు, పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం




సిరిసిల్ల ఏప్రిల్25(మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో డి ఎమ్ ఎచ్ ఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భముగా సుమన్ మోహన్ రావు మాట్లాడుతూ అనాఫిలిస్ దోమ ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తిస్తుందని, దోమల నివారణ కొరకు దోమలు పుట్టకుండా, మరియు కుట్టకుండా ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు,సంపులు, డ్రమ్ములు నీటి తోట్ల మీద మూతలు పెట్టాలన్నారు. వ్యాధులు ప్రబలినప్పుడు,స్థానిక ఆరోగ్య సిబ్బందికి వెంటేనే తెలియజేసి సలహాలు, సూచనలు పాటించాలన్నారు.మలేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించి, రక్త పరీక్షల ద్వారా నిర్ధారణ చేసి చికిత్స కు తగిన నివారణ చర్యల ద్వారా మలేరియా వ్యాధిని అరికట్టవచ్చు అని తెలిపారు . సమావేశంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డా. బి. శ్రీరాములు, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. మురళీధర్ రావు , డా,నయిమా, ఏ. వో. శ్రీనివాస్, పి. ఏం. వో లు కాశీనాథం, సురేష్,ప్రతాపరెడ్డి, లింగం, బాలయ్య,భూమయ్య, మహేష్ పాల్గొన్నారు.

## చనిపోయిన జీవాలకు నష్ట పరిహారం అందించాలి
### జీయంపి యస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్



కరీంనగర్ కలెక్టరేట్,ఏప్రిల్25 (మనంన్యూస్): వడగండ్ల వాన కు మృతి చెందిన గొర్రెల కు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని గొర్రెల మేకల పెంపకదార్ల సంఘం జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ పల్లె గ్రామానికి చెందిన చిమ్మెల రాయలింగు, చిమ్మల బీరయ్య, బైరి పర్వతాలులకు చెందిన 25 గొర్రెల వరకు మృత్యువాత పడ్డాయని తెలుసుకొని మంగళవారం కురుమ పల్లి గ్రామానికి వెళ్ళి బాధిత గొర్రెల కాపరులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కురుమ యాదవ్ లకు మాట ఇచ్చినట్లు గా గొర్రెలకు మేకలకు అన్నిటికీ ఇన్సూరెన్స్ ఉచితంగా కల్పించాలని డిమాండ్ చేశారు. గాయపడ్డ జీవాలకు డాక్టర్ అనిల్ రెడ్డి బృందం, కురుమ పల్లి గ్రామ సర్పంచ్ ముగ్గుల ఎల్లయ్య లు సహకరించి వారి సేవలను అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జీ యం పి యస్ జిల్లా కమిటీ సభ్యులు చిమ్మల్ల తిరుపతి,సిమ్మల్ల శ్రీనివాస్, సిమ్మల్ల రాయలింగు,బైర పర్వతాలు, సిమ్మల్ల శంకర్, సిమ్మల్ల బీరయ్య సంఘం నాయకులు పశు మిత్ర బీర్ల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను
# తక్షణమే ఆదుకోవాలి
### బిఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంజయ్‌కుమార్

కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 25 (మనం న్యూస్)ః అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బిఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 40 వేల రూపాయల పరిహారం అందించి భరోసా కల్పించాలని పేర్కొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



తిమ్మాపూర్, ఏప్రిల్ 25 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకర్గ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ నేతృత్వంలో టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రసమయి పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మహాత్మానగర్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉళ్లేంగల ఏకానందం, పాశం అశోక్ రెడ్డి, జక్కని రవీందర్, నాయిని వెంకట్ రెడ్డిలతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేణికుంటలో... కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ వైస్ ఎంపీపీ ల్యాగల వీరా రెడ్డి, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఎలుక అనిత, గ్రామ సర్పంచ్ బోయిని కొమురయ్య, ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్, వార్డు సభ్యులు బొంగాని రజిత, రమేష్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు బీరం మహేశ్వరి లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలీన గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించాలి
### బిజెపి సిరిసిల్ల మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్
### బొల్గం నాగరాజు గౌడ్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25, (మనం న్యూస్): మంత్రి కేటీఆర్ విలీన గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించకుండా విలీన గ్రామాల్లో సభలు, ఆపేరల్ పార్కులో వర్క్ టు ఓనర్ కింద నేత కార్మికులకు సహాయం చేస్తున్నాడని, కానీ విలీన గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించాలని బిజెపి సిరిసిల్ల మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ బొల్గం నాగరాజు గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇంటిపన్ను పేరుతో మంత్రి కేటీఆర్ విలీన గ్రామాల ప్రజల నెత్తురు తాగుతున్నారని అన్నారు.పెరిగిన ఇంటిపన్ను కట్టలేక విలీన గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారన్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని ఏడు విలీన గ్రామాలను విలీనం చేసి, ఉపాధి అవకాశాలు దెబ్బతీసి కడుపు కొడుతున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. గ్రామాలను సిరిసిల్ల మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల అధిక మొత్తంలో పన్నులు చెల్లించాల్సి వస్తుందని, పన్ను తగ్గింపు కోసం ప్రభుత్వం ప్రత్యేక మినహాయింపును మూడు సంవత్సరాల గడువు 2018 నుండి 2021 వరకు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మూడు సంవత్సరాల గడువు పూర్తయిన క్రమంలో మున్సిపల్ అధికారులు యధావిధిగా పన్ను వసూలు చేయడం జరుగుతుందని, విలీన గ్రామాల్లో ప్రజల ఆర్థిక పరిస్థితులు అంచనా వేయకుండానే ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్టుగా పన్ను రేట్లు 10 శాతం కంటే ఎక్కువ పెంచిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నివేదిస్తున్నప్పటికి ఇట్టి సమస్యలను పరిష్కరించకపోగా ఇంటిపన్నులు పెంచడం సిగ్గుచేటు అన్నారు.ఇట్టి పన్ను పెంపును వెంటనే విరమించుకొని మరో ఐదేళ్లు పొడిగించి, విలీన గ్రామాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# అన్నదాతలను తక్షణమే ఆదుకోవాలి

**- పొన్నం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు కాంగ్రెస్ శ్రేణుల వినతి**

**- కలెక్టర్ కాళ్లపై పడ్డ కిసాన్ సెల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి**

**- రైతులు భోరున విలపిస్తుంటే..**

**బిఆర్ఎస్ సంబరాలు సిగ్గుచేటు : పొన్నం**



కరీంనగర్, ఏప్రిల్ 25 (మనం న్యూస్): అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన జిల్లా రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరుతూ ఎఐసిసి సభ్యులు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి రైతులను ఆదుకోవాలని కోరుతూ కలెక్టర్ కాళ్లపై పడ్డారు. దీనికి స్పందించిన కలెక్టర్ నష్టం అంచనా వేసి ప్రతి రైతుకు నష్టం పరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ ఓ వైపు అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయి రైతన్నలు భోరున విలపిస్తుంటే, బిఆర్ఎస్ మంత్రులు, నాయకులు పార్టీ పండుగల పేరిట సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని ప్రకటించుకునే వారికి రైతుల బాధలు పట్టవా అని ప్రశ్నించారు. గత నెలలో రామడుగు మండలంలో పర్యటించిన సిఎం కెసిఆర్ నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేల రూపాయల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించి, ఇప్పటి వరకు చెల్లించిన పాపాన పోలేదన్నారు. కొనుగోలు కేంద్రాలను కేవలం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం వరకే పరిమితం చేశారని, కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంపై బిఆర్ఎస్ ప్రతినిధులకు పట్టింపులేదన్నారు. కొనుగోలు కేంద్రాలను సరైన సమయంలో ప్రారంభించకపోవడం, ఏర్పరిచిన చోట కనీస వసతులు లేకపోవడం వల్లనే రైతన్నలు మరింత నష్టపోయారన్నారు. ఇప్పటికైనా కెసిఆర్ స్పందించి నష్టపోయిన రైతులందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, లేని పక్షంలో రైతులను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం సాగిస్తామని పొన్నం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నాయకులు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెర్ల పద్మ, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, రహమత్ హుస్సేన్, ఎండి తాజ్, మడుపు మోహన్, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, మేనేనీ రోహిత్ రావు అబ్దుల్ రెహమాన్ నాగి శేఖర్, కుర్ర పోచయ్య, సయ్యద్, అఖిల్, కొమ్మెర బోయిన రవీందర్ రెడ్డి, వెన్న రాజ మల్లయ్య మల్యాల సుజిత్‌కుమార్, పురం రాజేశం గుండారపు శ్రీనివాస్, పల్లెని రవీందర్రావు ముద్దసాని రంగన్న, రామిడి రాజిరెడ్డి, సాయిళ్ళ రాజు, దుబాసి బాబు, సాహెబ్ హుస్సేన్, పొన్నం శ్రీనివాస్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కామెడీ రామ్ రెడ్డి కంకణాల అనిల్ కుమార్ గుప్తా మెతుకు కాంతయ్య, బొబ్బిలి విక్టర్, నిహాల్ అహ్మద్, సలీమ్ ఉద్దీన్, ఎర్ర శ్రీనివాస్, పులి విజయ్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి

**టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఆంజయ్య**



రామడుగు, ఏప్రిల్ 25 (మనం న్యూస్): అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలని తెలుగుదేశం పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి జంగం అంజయ్య డిమాండ్ చేశారు. మండలంలోని రామడుగు, శనగరం, పందికుంటపల్లి, కుర్మపల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించిన ఆయన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేయకపోవడంతో పాటు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కనీస వసతులు కరవై అన్నదాతలు మరింత నష్టపోయారన్నారు. ఇప్పటికైనా అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సరైన వసతులు కల్పించడంతో పాటు నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని అంజయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అమిరి శెట్టి సుధాకర్, నాయకులు అనుపురం వెంకటేష్, పురేళ్ల మనోజ్, జవ్వాజి కాంతయ్య, రైతులు పాల్గొన్నారు.

## బూజునూరులో ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



ఇల్లందకుంట, ఏప్రిల్ 25 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం బూజానూర్ గ్రామంలో టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా మండలంలోని 18 గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు జెండాలను ఎగరవేశారు. లక్ష్మాజిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల శంకర్ రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఎంపీటీసీ సభ్యులు తెడ్ల ఓదెలు, పిఎసిఎస్ చైర్మన్ ఉప్పుల తిరుపతిరెడ్డి, సోమిడి చేరాలు, ఉప సర్పంచ్ పిఎసిఎస్ డైరెక్టర్ నన్నేపోయిన రవి యాదవ్, భూషవేని మల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఎగ్గటి జగన్, కుమార్, వంశీ, విజయ్, హరీష్, అనిల్, కరన్, ఎడ్ల సమ్మిరెడ్డి, బురుగుల అయిలు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టాల పాలై రైతులు ఏడుస్తుంటే..

# పండుగ చేసుకుంటూరా..?

**ఇదేనా బిఆర్ఎస్ రైతు సంక్షేమం..?**

**బిజెపి నియోజకవర్గ నాయకులు**

**బొమ్మ శ్రీరామ్, జెఎస్సార్**

చిగురుమామిడి, ఏప్రిల్ 25 (మనం న్యూస్): అకాల వర్షాలతో పంటలు, ధాన్యం నష్టపోయి అన్నదాతలు ఓ వైపు కన్నీరుమున్నీరవుతుంటే, బిఆర్ఎస్ నాయకులు, మంత్రులు పార్టీ ఆవిర్భావ దినోత్సవాల పేరిట పండుగలు చేసుకుంటూ నృత్యాలు చేస్తుండడం సిగ్గుచేటని బిజెపి హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జెన్నపురెడ్డి సురేందర్ రెడ్డిలు విమర్శించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పార్టీ మండల అధ్యక్షులు దుడ్డెల లక్ష్మినారాయణ, ఇతర నాయకులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యంతోపాటు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో సరైన సౌకర్యాల కల్పన లేకపోవడంతోనే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వంగా ప్రకటించుకునే కెసిఆర్ చేపడుతున్న సంక్షేమం ఇదేనా అని ప్రశ్నించారు. గత నెలలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కెసిఆర్ ఎకరాకు పది వేల రూపాయల పరిహారం తక్షణమే అందిస్తామని ప్రకటించి ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు అందించిన పాపాన పోలేదన్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతిని, ధాన్యం నీటి పాలై అన్నదాతలు రోధిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే సతీష్‌బాబు ఏ మాత్రం స్పందించకుండా, పార్టీ పండుగ పేరుతో దావతులు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకునే చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 30 వేల రూపాయలు అందించాలని శ్రీరామ్ చక్రవర్తి, సురేందర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోయిని వంశీ కృష్ణ, నాయకులు వంగర మల్లేశం, సోషల్ మీడియా కన్వీనర్ బోయిని ప్రశాంత్, గునుకులపల్లి ఉపసర్పంచ్ కూన పోచయ్య, కూన ముత్తయ్య, పడాల శ్రీనివాస్, పెసరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

